## విద్యార్థులకు ఏకరూప దుస్తులు సిద్ధం చేయాలి

• వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి, మార్చి 13 : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అవసరమైన యూనిఫాంలు స్వయం సహాయక బృందాలతో కుట్టించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన ఏకరూప దుస్తులు, స్వయం సహాయక బృందాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై డీఆర్డీవో, విద్యా, సంక్షేమ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యూనిఫాం కుట్టేందుకు మార్చి 15వ తేదీలోగా స్వయం సహాయక బృందాలను గుర్తించాలని డీఆర్డీవోకు సూచించారు. మార్చి 31వ తేదీ లోగా విద్యార్థుల నుంచి కొలతలు తీసుకొని కుట్టడానికి పంపించే ఏర్పాట్లు చేయాలన్నారు. దుస్తుల కోసం వచ్చే బట్టను ముందుగా కట్టింగ్ కేంద్రాలకు పంపించి అక్కడి నుంచి మండలాల వారీగా స్వయం సహాయక బృందాలకు పంపించే ఏర్పాట్లు చేసేలా ఎంఈవోలకు బాధ్యతలు అప్పగించేలా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో డీఆర్డీవో ఉమాదేవి, బీసీ సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి, ఎస్సీడీడబ్ల్యూవో నుషిత, విద్యా, మైనార్టీ సంక్షేమ శాఖఅధికారులు యుగంధర్, శ్రీధర్ పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్ దినోత్సవంలో ఎమ్మెల్యే



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి, మార్చి 13 : పట్టణ ల్యాబ్ టెక్నిషియన్లు బుధవారం ల్యాబ్ టెక్నిషియన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అవసరం మేరకు మాత్రమే పరీక్షలు నిర్వహించి రోగులకు మంచి రిపోర్ట్‌లను అందించాలన్నారు. కార్యక్రమంలో పట్టణంలోని ల్యాబ్ టెక్నిషియన్ సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆల పరామర్శ



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట, మార్చి 13 : పట్టణానికి చెందిన శ్రీదేవి థియేటర్ యజమాని రామకృష్ణారెడ్డి మంగళవారం గుండెపోటుతో హైదరాబాద్‌లో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం పట్టణంలోని ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంతమౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, మొద్దుబాబు, ప్రశాంత్, పద్మా నెహ్రూ, విశ్వేశ్వర్, భీంరెడ్డి, అయ్యన్న తదితరులు ఉన్నారు.

**IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE, R.R.DIST. AT: KUKATPALLY**
**O.S.No. 634 OF 2023**

Between:
**Akbar Ali Khan** ...Petitioner/Plaintiff
AND
**A.Sai Baba and Others** ...Respondents/Defendants

To,
D1.**A.Sai Baba,** S/o. A.Venkataiah, Aged: 44, Occ: Business, R/o. Nearby Bus Stand area, Wanaparthy Town & Dist, Telangana, Phone No. 9440656753.
**D2. A.Venkataiah,** S/o. Not Known, Aged: 64, Occ: Ex-ZPTC, R/o. Nearby Bus Stand area, Wanaparthy Town & Dist, Telangana., Phone No. 8498056753.

**NOTICE**

Please take summons that the above Suit filed by the Plaintiff for Perpetual Injunction against you (Defendants No.2 & 3) and the same is posted for your appearance on 21-03-2024. You are hereby given notice that you have to appear before the above Hon'ble Court at 10.30 A.M. On 21-03-2024 in the above Original Suit either in person or through your counsel duly Istructed by you, without fail. If you fail to appear in the above Suit on the above said date the above Suit will be heard and decided ex-parte by the Hon'ble Court.

(By Order of the Court)
**Sd/- M.Raja Ramesh,**
Advocate
# H.No. 2-1-22/100, P.No.115, Sai Prashant Nagar, Shamshiguda, Opp: JNTU, KPHB, R.R.Dist. 500085.
Cell: 8341794796, 9866587114

## 30 తులాల బంగారం చోరీ

గద్వాల అర్బన్, మార్చి 13 : పెండ్లి వేడుకల్లో గుర్తు తెలియని దుండగులు 30 తులాల బంగారం చోరీ చేసిన ఘటన గద్వాల జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది. బాధితుల కథనం మేరకు.. గద్వాల మండలం బీరెల్లి గ్రామానికి చెందిన కృష్ణవర్ధన్‌రెడ్డి జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్నాడు. అయితే, కృష్ణవర్ధన్‌రెడ్డి తన సోదరుడు కుమారుడి పెండ్లి మంగళవారం జిల్లా కేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో జరగగా.. కుటుంబంతో కలిసి హాజరయ్యారు. రాత్రి వేడుకల అనంతరం ఫంక్షన్‌హాల్‌లోనే పడుకున్నారు. ఈ క్రమంలో గుర్తు తెలియని దుండగులు ఫంక్షన్‌హాల్‌లో చొరబడి కృష్ణవర్ధన్‌రెడ్డి భార్యకు సంబంధించి బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగ్‌ను అపహరించారు. ఉదయం లేచి చూసేసరికి బ్యాగ్ కనిపించకపోవడంతో గద్వాల టౌన్ పోలీసులను ఆశ్రయించారు. కృష్ణవర్ధన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీనివాస్ పేర్కొన్నారు.

# ఎన్నికల సిబ్బందికి అవగాహన అవసరం

• జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, హాజరైన అధికారులు

గద్వాల, మార్చి 13 : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల వ్యయానికి సంబంధించిన విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి పూర్తి అవగాహన అవసరమని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఎఫ్ఎస్‌టీ, ఎస్‌టీవీవీటీ, వీఎస్‌టీ, ఎంసీఎంసీ అకౌంటింగ్ టీంలకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆయా విధులు నిర్వహించే ఎన్నికల అధికారులకు శిక్షణకు సంబంధించి ఏవైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. జిల్లా ఖర్చుల అధికారితోపాటు ఇతర అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించిన ప్రచార పూర్తి ఖర్చులపై దృష్టి పెట్టాలన్నారు. ఎంసీఎంసీ కమిటీ ద్వారా అభ్యర్థి చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణాలు ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం వాటిని పరిశీలించి ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలన్నారు. వీడియో సర్వేలైన్స్ బృందం అభ్యర్థులకు సంబంధించిన ర్యాలీలు, సభలను చిత్రీకరించి అక్కడ వేదిక, కుర్చీలు, బ్యానర్లు తదితర వాటికి ఖర్చు వివరాలను అకౌంటింగ్ టీం అధికారులతో సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. ఈ సందర్భంగా ట్రైనర్ రమేశ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్నికల సూపరింటెండెంట్ నరేశ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి

• జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత

వనపర్తి టౌన్, మార్చి 13: సమాజంలో చేస్తున్న సేవలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిపోతాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత అన్నారు. జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన పలు కార్యక్రమాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ నెల 16న జరుగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో తమ కేసులను ఇరు పక్షాల వారు సమన్వయంతో పరిష్కరించుకోవాని కక్షిదారులకు ఆమె సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని కోర్టు ప్రాంగణంలో కక్షిదారుల కోసం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందిచదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా చలివేంద్రం బోరు మోటర్‌ను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్జీలు వి.రజిని, బి.రవికుమార్, శ్రీలత, జానకి, న్యాయవాద సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మోహన్ కుమార్‌యాదవ్, బాలనాగయ్య, సంఘం ప్రతినిధులు న్యాయవాదులు కృష్ణయ్య, అనంత్‌రాజ్, రాంధూళి, జయలక్ష్మి, నాగేశ్వర్, వెంకటేశ్, వెంకటేశ్వర్‌రెడ్డి, షాకీర్‌హుస్సేన్, తిరుపతయ్య, బాలయ్య, రియాజ్ అహ్మద్, నరేందర్, రాజు, మమత, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఎర్రవల్లి చౌరస్తా, మార్చి 13: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని షీటీం ఎస్సై శైలజ అన్నారు. మండలంలోని పదోపటాలం సాయుధ చైతన్య పాఠశాలలో బుధవారం షీటీం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థుల కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె బాల్యవివాహాలు, మూఢనమ్మకాలు, రోడ్డుభద్రత నిబంధనలు, 100 డయల్ ప్రముఖ్యత, వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు, విద్యార్థినులు ఎవరైనా వేదింపులకు గురైతే షీటీం నెం 8712670 312కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో రాధమ్మ, హనుమంతు, స్వా తి, షీటీం సిబ్బంది, హెచ్‌ఎం షాషావలీ, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హామీల అమలుకు ఉద్యమించాలి

అమరచింత, మార్చి 13: కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజల కు ఇచ్చిన ఆరుగ్యారెంటీలను వంద రోజు ల్లో అమలు చేస్తామని చెప్పి వందరోజుల పూర్తయిన ఐదు హామీలను తూతు మం త్రంగా ప్రారంభించి అమలుపై శ్రద్ధ పెట్ట డం లేదని సీపీఎం రాష్ట్ర నాయకులు జా న్ వెస్లి విమర్శించారు. మండలకేంద్రంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్లో సీపీఎం జిల్లా కార్యదర్శి జబ్బార్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సీపీఎం జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశానికి ఆయన హాజ రై మాట్లాడారు. హామీల అమలుతో పాటు, ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెం డింగ్ సాగునీటి ప్రాజెక్టులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, రైతులు పం డించిన పంటలకు గిట్టు బాటు ధర కల్పించాలని సమావేశంలో తీర్మానం చేసినట్లుగా తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోపి, సీపీఎం నాయకులు మహిమూద్, వెంకటేశ్, అజయ్, రమేశ్ ఉన్నారు.

## జాతీయ స్థాయి శిబిరానికి ఎంపిక

వనపర్తి టౌన్, మార్చి 13 : కర్ణాటక రాష్ట్రంలోని ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే గడగ్ జాతీయ సమైఖ్యత క్యాంప్‌నకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ యూనిట్-2,4కు చెందిన ఇద్దరు వలంటీర్లు కేతావత్ సురేశ్, సాయికుమార్ ఎంపికయ్యారని చెప్పారు. విద్యార్థులను ప్రోగ్రాం ఆఫీసర్స్ ధాంసింగ్‌తోపాటు కళాశాల అధ్యాపకులు యాదగిరి గౌడ్, రామకృష్ణమూర్తి, రఘునందర్, టీచింగ్ సిబ్బంది అభినందించారు.

# స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా కల్పించాలి

• జోగులాంబ గద్వాల ఎస్పీ రితిరాజ్



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ రితిరాజ్

అయిజ, మార్చి 13 : స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా భరోసా కల్పించాలని ఎస్పీ రితిరాజ్ పోలీసులను ఆదేశించారు. బుధవారం ఆమె అయిజ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్‌లో నమోదైన కేసులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసుల పూర్వపరాలు పరిశీలించి, వాటికి సంబంధించిన సాక్ష్యాధారాలను సేకరించి పకడ్బందీగా విచారణ పూర్తి చేయాలని సూచించారు. కోర్టుల్లో చార్జిషీట్ వేసిన కేసుల్లో వెంటనే సీసీ నెంబర్లు పొందాలని, కేసులను చేదించడంలో ఎఫర్ట్స్ పెట్టాలని ఎస్సైని ఆదేశించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహించాలన్నారు. ఆయా కేసుల్లో ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్స్ తెప్పించుకుని కోర్టుల్లో చార్జిషీట్ వేయాలన్నారు. 24 గంటలు గస్తీ నిర్వహిస్తూ ప్రజలకు మరింత చేరువయ్యేలా విధులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు.

### ఫిర్యాదుల స్వీకరణ

అనంతరం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 17 మంది బాధితుల నుంచి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఫిర్యాదులపై చట్టపరంగా విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని ఎస్సై, సీఐలకు సూచించారు. సమావేశంలో డీఎస్పీ సత్యనారాయణ, సీఐ రత్నం, ఎస్సై విజయ్‌భాస్కర్‌పాల్గొన్నారు.

# వైభవంగా పరమేశ్వరస్వామి రథోత్సవం



రథాన్ని లాగుతున్న భక్తులు

ఆత్మకూరు, మార్చి 13: ఆత్మకూరు పట్టణానికి చారిత్రక ప్రసిద్ధి కలిగిన పరమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలకే ప్రధాన ఘట్టమైన ప్రభారథోత్సవం(మూడో సవారి) బుధవారం వైభవంగా సాగింది. చెరువులో స్వయంభూ వెలిసిన పరమేశ్వరస్వామికి నైవేద్యాలు సమర్పిస్తూ భక్తులు పులకించిపోయారు. జిల్లా నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన భక్తులు స్వామికి దాసంగాలు సమర్పించారు. పురవీధుల గుండా రాత్రి సాగిన పల్లకిసేవ కనుల పండువగా సాగింది. ప్రభారథోత్సవాన్ని పురస్కరించుకొని జాతరమైదానంలో ఏర్పాటుచేసిన పటాకులు చూపరులను ఆకట్టుకుంది. ప్రభారథోత్సవాన్ని పురస్కరించుకొని స్వామి వారు నందీశ్వరుడిపై భక్తులకు దర్శనమిచ్చారు. అంతకు ముందు వేంకటేశ్వరస్వామి ఆలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్ దంపతులు, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకీసేవను నిర్వహించారు. రథంపై ఆసీనుడైన స్వామివారికి నాయకులు, ప్రముఖులు, అధికారులు, భక్తులు ప్రత్యేక పూజలు చేసి రథాన్ని ముందుగు లాగారు. కార్యక్రమంలో పూజారి బయస్య, జాతర అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, కమిషనర్ నాగరాజు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

### వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

వనపర్తి టౌన్, మార్చి 13: జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. బుధవారం లక్ష్మీహయగ్రీవ ఇష్టిని నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త రఘునాథాచార్యులు తెలిపారు. ఉదయం హోమం, పూర్ణాహుతితో పాటు సాయంత్రం అశ్విని నక్షత్రంలో స్వామివారికి కల్యాణోత్సవం నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

# రోడ్డు పనులు పూర్తి చేయాలంటూ రాస్తారోకో



తుపత్రాల వద్ద రాస్తారోకో చేస్తున్న వాహనదారులు,

అయిజ, మార్చి 13 : అంతర్రాష్ట్ర రహదారి అయిజ పులికల్ బీటీ పనులు సత్వరమే పూర్తి చేయాలంటూ బుధవారం తుపత్రాల, మేడికొండ, పులికల్, రాజాపురం, బైనపల్లి, కిసాన్‌నగర్ గ్రామాల ప్రజలు, వాహనదారులు తుపత్రాల సమీపంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయిజ పట్టణం నుంచి పులికల్ వరకు 12 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రూ. 12.50 కోట్ల నిధులు విడుదల చేసినా కాంట్రాక్టర్ల అలసత్వం, అధికారుల నిర్లక్ష్యం వల్ల పనులు నత్తనడక సాగుతున్నాయన్నారు. 4 కిలోమీటర్ల మేర కంకర వేసి వదిలేయడంతో వాహనాలు అదుపుతప్పి పడిపోతున్నాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేశారు. నిధులు పుష్కలంగా ఉన్నా పనులు చేయించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే రోడ్డు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాస్తారోకోతో గంటల తరబడి వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (భారత ప్రభుత్వరంగ సంస్థ)

**రాయిచూర్ శాఖ (00452)**

**ఇ-వేలం ద్వారా స్థిరాస్తుల అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన**

**SARFAESI చట్టం, 2002 క్రింద బ్యాంక్‌కు తనఖాపెట్టిన స్థిరాస్తుల అమ్మకం**

దిగువ షెడ్యూల్‌లో చూపిన ప్రకారం రుణగ్రహీతలు యూనియన్ బ్యాంక్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు మరియు తిరిగి చెల్లించుటలో విఫలమైనారు మరియు దిగువ తెలిపిన ప్రకారం కొంత మొత్తం+తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఛార్జీలు బ్యాంక్‌కు బకాయి ఉన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బకాయి మొత్తం రాబట్టుకొనుటకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖాపెట్టిన/ ఛార్జ్ చేయబడిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించబడిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన 16-04-2024న విక్రయించబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు (లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

**రుణగ్రహీతలు/హామీదారుల పేరు & చిరునామా: M/s శ్రీ మహాలక్ష్మి ఆగ్రో ఫుడ్స్,** ప్లాట్ నం. 168A&B, ఇండస్ట్రియల్ గ్రోత్ సెంటర్, రాయిచూర్-584101. ప్రాతినిధ్యం వహించు దాని భాగస్వాములు **1. శ్రీ సి. సతీష్ కుమార్ (భాగస్వామి), 2. శ్రీ సి. వెంకటేష్ (భాగస్వామి), 3. శ్రీమతి సి. అర్చన గౌరి (భాగస్వామి), 4. శ్రీమతి సి.ప్రమీలమ్మ (భాగస్వామి) మరియు హామీదారులు 1. శ్రీ సి. భానుమతి, 2. శ్రీ సి. చాణక్య, 3. శ్రీ సి. శ్రీనాథ్, 4. శ్రీ సి. సుబ్రమణియం, 5. శ్రీమతి సి. లక్ష్మీకాంతం (వారి న్యాయవారసుల ద్వారా ప్రాతినిధ్యం వహిస్తున్నారు)**

**బకాయి మొత్తం: రూ. 193.44 లక్షలు + వడ్డీ మరియు ఛార్జీలు**

**ఆస్తి సంక్షిప్త వివరణ:1.** తెలంగాణ, జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ, ఐజ నుండి గద్వాల్ రోడ్డు, బస్టాండ్ ఎదురుగాగల పంచాయితీ నం. 4-35 & 4-32 కలిగిన కమర్షియల్ కమ్ రెసిడెన్షియల్ గ్రౌండ్, మొదటి, రెండవ & మూడు అంతస్తుల భవనం. ప్లాట్ ఏరియా: 2*70*16.75=2345చ.అ., GF: 2345 చ.అ, FF: 2345 చ.అ. & SF: 2345చ.అ.

**రిజర్వు ధర: రూ.110.70 లక్షలు బయానా : రూ.11.07 లక్షలు**

**ఆస్తి సంక్షిప్త వివరణ: 2.** తెలంగాణ, జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ, ఐజ గ్రామం, రాయిచూర్ నుండి కర్నూల్ రోడ్డుకు అటాచ్ చేయబడిన డొంగు రోడ్డు వద్దగల సర్వే నం. 901/A1 & 901/A2 కలిగిన పారిశ్రామిక భూమి & భవనం. భూమి ఏరియా: 2 ఎకరాల 23 గుంటలు అనగా 2.65 ఎకరాలు గోడౌన్‌తో మిల్ బిల్డింగ్: 58*164=9515చ.అ., ఆఫీస్: 17.5*21.33=373.27 చ.అ, ఓపెన్ షెడ్: 17.25*142.67= 2461.05 చ.అ.

**రిజర్వు ధర: రూ. 118.80 లక్షలు బయానా : రూ. 11.88 లక్షలు**

| | | |
|---|---|---|
| ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ & వెబ్‌సైట్, హెల్ప్‌లైన్ నం. | www.mstcecommerce.com Email : ibapifin@mstcecommerce.com | |
| ఇ-వేలం తేది & సమయం | తేది: 16-04-2024న మ. 12.00 గం.నుండి సా.5.00గం.వరకు అమ్మకం పూర్తి/ముగిసేంత వరకు ప్రతిసారి 10 నిమిషాల ఆటో టైమ్ ఎక్స్‌టెన్షన్‌తో | |
| బయానా చెల్లింపు | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రాయిచూర్ శాఖ, శాఖ కోడ్:00452, IFSC కోడ్: UBIN0900451 జమకు A/c No.004521980050000కు EFT/NEFT/RTGS ట్రాన్స్‌ఫర్ ద్వారా డిపాజిట్ | |
| బిడ్ గుణాంకం | ప్రభుత్వ ధరలో 1% | బయానాతో ఆన్‌లైన్ బిడ్ దరఖాస్తు దాఖలు:14-03-2024 నుండి |
| ఆస్తి తనిఖీ | 14-03-2024 నుండి 15-04-2024 వరకు | |

**బయానాతో బిడ్ దరఖాస్తు దాఖలుకు చివరి తేది :** 15-04-2024న సా. 4.00గం.వరకు.

అమ్మకం తదుపరి సవివరమైన నియమ నిబంధనల కొరకు **http://www.unionbankofindia.co.in** మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్‌సైట్: **https//www.mstcecommerce.com/auctionhome/ibapi/index.isp**లో ఏర్పాటు చేయబడిన లింక్ చూడగలరు.

తేది: 12-03-2024
ప్రదేశం: కలబురగి

సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## తాళం వేసిన ఉన్న ఇంట్లో చోరీ

• బంగారు, నగదు అపహరణ

గోపాల్‌పేట, మార్చి 13 : తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తి చొరబడి బంగారు, నగదు అపహరించుకుపోయిన ఘటన మండలంలోని బుద్ధారం గ్రామంలో చోటు చేసుకున్నది. ఎస్సై హరిప్రసాద్ కథనం మేరకు.. గ్రామానికి చెందిన శివానందరావు భార్య వినోదతో కలిసి ఈనెల 9న హైదరాబాద్‌లో జరిగిన బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లారు. వారి పిల్లలు హైదరాబాద్‌లో చదువుతుండడతో అక్కడే మూడురోజులు ఉండి పోయారు. ఇది అదునుగా భావించిన గుర్తుతెలియని వ్యక్తి మంగళవారం రాత్రి తాళం విరగ్గొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న నాలుగు వరసల బంగారు గొలుసు, రెండు జతల చెవి కమ్మలు (6 తులాల బంగారు ఆభరణాలు) రూ. 20వేల నగదు అపహరించుకు వెళ్లాడు. బుధవారం తెల్లవారు జామున ఇల్లు తాళం పగులగొట్టి, తెరిచి ఉండటం గమనించిన అతడి చిన్నాన్న పెంటారావు శివానందరావుకు ఫోన్‌లో సమాచారం అందించారు. వెంటనే గ్రామానికి వచ్చిన ఆయన పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఘటనా స్థలాన్ని వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు, సీఐ నాగభూషణం, ఎస్సై హరిప్రసాద్ క్లూస్ టీం, డాగ్ స్వాడ్‌తో పరిశీలించారు. వేలుముద్రలు సేకరించారు. ఇది ఇలా ఉండగా గ్రామానికి చెందిన ఆంజనేయులు బైక్‌పై అనుమానంగా తిరుగుతుండటంతో అతనిని అదుపులోకి తీసుకొని చెక్ చేయగా చోరీకి గురైన బంగారు, నగదు అతని వద్ద లభించాయి. దీంతో పోలీసులు అతడిని అరెస్ట్ చేసి కోర్టుకు పంపగా కోర్టు అతడికి రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.


# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

కొత్తకోట, మార్చి 13 : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు గాయపడిన ఘటన మండలంలోని రాయినిపేట స్టేజీ సమీపంలో 44వ జాతీయ రహదారిపై బుధవారం చోటుచేసుకున్నది. ఎస్సై మంజునాథ్‌రెడ్డి కథనం ప్రకారం అప్పరాల గ్రామానికి చెందిన అక్కల నర్సింహగౌడ్ (45)తో పాటు రమేశ్‌సాగర్ వనపర్తి మం డలం నాగవరం గ్రామంలో పెండ్లికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి బైక్‌పై వస్తున్నారు. ఈ క్రమం లో బైక్ అదుపు తప్పి వేగంగా బస్ షెల్టర్‌ను ఢీకొట్టారు. నర్సింహగౌడ్‌కు తలకు గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రమేశ్‌సాగర్ తీవ్రంగా గాయపడగా జిల్లా ద వాఖానకు తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

### మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే..

వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పెబ్బేరు మండలం తోమాలపల్లి నుంచి కొత్తకోట వైపు వెళ్తుండగా 44వ జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదాన్ని చూసి తన కాన్వాయ్ ఆపి బాధితులను పరామర్శించారు. గాయపడిన రమేశ్‌ను వనపర్తి జిల్లా దవాఖానకు తరలించి మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యులకు సూచించారు.

# ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలి



నాలుకపై దీపాన్ని వెలిగిస్తున్న విజ్ఞానదర్శి రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్

పాన్‌గల్,మార్చి13:విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తిని పెంచుకొని ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలని విజ్ఞానదర్శిని రాష్ట్ర అధ్యక్షుడు టి.రమేశ్, జనవిజ్ఞాన వేదిక జిల్లానాయకుడు జితేందర్ అన్నారు. బుధవారం మండలంలోని తెల్లరాళ్లపల్లి లిటిల్‌స్టార్ ఉన్నత పాఠశాలలో 'సైన్స్ నా ఊపిరి అనే అంశం'పై వైజ్ఞానిక సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. సైన్స్ ప్రపంచానికి గుండెకా య లాంటిదని, ఎంతో మంది శాస్త్రవేత్తల త్యాగ ఫలితంగా నేడు మనం అనేక రకాల టెక్నాలజీలను అనుభవిస్తున్నామన్నారు. అనంతరం సైన్స్‌కు సంబంధించిన ప్రయోగాలను వివరించారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా నాయకుడు రామకృష్ణారెడ్డి, ప్రిన్స్‌పాల్ శేఖర్ యాదవ్, ఆంజనేయులు, కళాకారులు డప్పు స్వామి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా బుధవారం కొత్తకోట పట్టణానికి చెందిన దాసరి విజయ్ హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
-కొత్తకోట, మార్చి13

## 16న జాతీయ లోక్ అదాలత్

గద్వాల,మార్చి13 : ఈనెల 16న జాతీయ లోక్ అదాలత్ నిర్వ హిస్తున్నామని కక్షిదారులందరూ అధిక సంఖ్యలో తమ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని ప్రిన్సిపాల్ జిల్లా సెషన్స్‌జడ్జి కే.కుశ తెలిపారు. బుధవారం కోర్టులోని తన చాంబర్‌లో ఆయన మాట్లాడారు. జాతీయ లోక్‌అదాలత్‌లో 6వేల కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించనున్నట్లు చెప్పారు. గతంలో 6020 కేసులు పరిష్కరించామన్నారు. కక్షిదారుల సౌకర్యార్థం గద్వాల జిల్లా కోర్టు ప్రాంగణంలో మూడు బెంచీలు, అలంపూర్ కోర్టు ఆవరణలో ఒక బెంచ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 7గంటల వరకు లోక్ అదాలత్ నిర్వహిస్తారని తెలిపారు.

## లోకాయుక్తకు ఫిర్యాదు

వనపర్తి,మార్చి 13 : మున్సిపల్ నిధులపై గతంలో ఫిర్యాదు చేయగాతప్పుడు సమాచారం ఇచ్చారని ఫిర్యాదుదారుడు దేవన్ననాయుడు మున్సిపల్ కమిషనర్‌పై లోకాయుక్తలో ఫిర్యాదు చేసినట్లు బుధవారం ప్రకటనలో తెలిపారు. గతంలో 2021-22, 2022-23 ఏడాదిలో చేపట్టిన పలు అభివృద్ధి పనులు, చెల్లింపులపై మున్సిపల్ అధికారులు తనకు తప్పుడు సమాచారం అందించారని, దానిపై లోకాయుక్తలో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

## రేపటి నుంచి ఉమ్మడి జిల్లా క్రికెట్ పోటీలు

పెద్దమందడి, మార్చి 13 : మండలంలోని దొడగుంటపల్లి గ్రామంలో శుక్రవారం నుంచి ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు బుధవా రం ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు గ్రామంలోని భీరప్ప క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.30వేలు, ద్వితీయ బహుమతిగా రూ.20 వేలు నగదు బహుమతి అందజేయన్నట్లు తెలిపారు. టీమ్ పేరు నమోదు చేసుకునేందుకు రవి 8328038 208, రాజు 6303792704, కురుమూర్తి 95509 15159, మహేశ్ 8499951063 నెంబర్లు సంప్రదించాలన్నారు.

## మా మంచి..పంచాయతీ కార్యదర్శి

గట్టు, మార్చి 13 : ప్రభుత్వ అధికారి అంటే కేవలం తనకు కేటాయించే పనేకాకుండా సమాజానికి ఉపయోగపడే పనిచేసే వాళ్లు చాలా అరుదుగా ఉంటారు. అలాంటి కోవకు చెందిన వారే తప్పెట్లమొర్సు పంచాయతీ కార్యదర్శిగా తిమ్మప్ప. ఆయన పంచాయతీ కార్యదర్శి విధులు నిర్వర్తిస్తూనే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏడు నుంచి పదో తరగతి విద్యార్థులకు సైన్స్ సబ్జెక్టు బోధించేవారు. అయితే ఆయన వేరే ప్రాంతానికి బదిలీ అయ్యారు. దీంతో గ్రామస్తులు బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు సమ ప్రాధ్యాతనిస్తూ గ్రామం లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించారని కొనియాడారు. కాగా ఇంత మంచి అధికారికి దూరం అవుతున్నామంటూ గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి తిమ్మప్పకు వీడ్కోలు పలికారు.

## బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు

అయిజ, మార్చి 13 : మున్సిపాలిటీ పరిధిలోని తుపత్రాల గ్రామంలో అధికారులు బాల్య వివాహాన్ని అడ్డుకున్నారు. ఎస్సై విజయ్‌భాస్కర్ కథనం మేరకు తుపత్రాల గ్రామంలో బుధవారం బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న ఐసీడీఎస్, పోలీస్‌శాఖ సంయుక్తంగా రెస్క్యూ చేసి బాలికను రక్షించినట్లు తెలిపారు. మైనర్‌కు వివాహం జరిపించేందుకు సిద్ధపడ్డ బాలిక బంధువులు, వరుడు, వరుడి బంధువులు ఏడుగురిపై ఐసీడీఎస్ అధికారి కమలాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఉరేసుకొని మహిళా ఆత్మహత్య

కొత్తకోట, మార్చి 13 : ఉరేసుకొని మహిళా ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని ముమ్మళ్లపల్లి బుధవారం చోటు చేసుకున్నది. ఎస్సై మంజునాథ్‌రెడ్డి కథనం ప్రకారం పాన్‌గల్ మండలం బుసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సరిత (25)ను ఏడేండ్ల కిందట ముమ్మళ్లపల్లి గ్రామానికి చెందిన నాయిని మారుతితో పెండ్లి చేశారు. వీరికి ఇద్దరు సంతానం. మారుతి వ్యవసాయంతోపాటు వనపర్తిలోని కూలీగా పనిచేస్తున్నాడు. తరుచూగా కుటుంబ కలహాలు రావడంతో జీవితంపై విరక్తి చెంది భర్త, అత్త మామలు బంధువుల పెండ్లికి వెళ్లిన సమయంలో సరిత ఆత్మహత్యకు చేసుకున్నది. మృతురాలి తండ్రి గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## మనస్తాపంతో యువకుడు ..

మల్దకల్, మార్చి 13 : మండలంలోని పాల్వాయి గ్రామానికి చెందిన కుర్వ సంజీవులు (22) ఇంట్లో సమస్యలతో మనస్తాపానికి గురై చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకున్నది. ఎస్సై సురేశ్‌గౌడ్ వివరాల మేరకు గ్రామానికి చెందిన కుర్వ తిరుపతయ్య, తిరుపతమ్మల కుమారుడు కుర్వ సంజీవులు ముగ్గురు కలిసి మంగళవారం పొలానికి వెళ్లారు. సాయంత్రం తిరుగు ప్రయాణంలో తాను తర్వాత ఇంటికి వస్తానని తల్లిదండ్రులను ఇంటికి పంపించాడు. రాత్రి 10 గంటలైనాఇంటికి రాకపోవడంతో ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. అనుమానం తో పొలం వద్దకు వెళ్లి చూడగా చెట్టుకు ఉరేసుకొని కనిపించడన్నారు. తల్లి తిరుపతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.